# Eenadu

**Date: 21/06/2018** | **Page No: 12** | **Location: Main** | **Circulation: 100000**

**Edition: Hyderabad**

## Smartworks enters in Hyderabad

### హైదరాబాద్‌లో స్మార్ట్‌వర్క్స్ కేంద్రం

ఈనాడు, హైదరాబాద్: కంపెనీలు కార్యకలాపాలు నిర్వహించుకోవడానికి కార్యాలయ స్థల సదుపాయాన్ని కల్పిస్తున్న స్మార్ట్‌వర్క్స్ హైదరాబాద్‌లో హైటెక్ సిటీలో కేంద్రాన్ని ప్రారంభించింది. 86 వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో ఏర్పాటు చేసిన ఈ కేంద్రంలో 1,700 సీట్లు ఉంటాయని, హైదరాబాద్‌లో ప్రారంభించిన కేంద్రంతో దేశ వ్యాప్తంగా 9 నగరాల్లో మొత్తం కేంద్రాలు 15కు చేరతాయని స్మార్ట్‌వర్క్స్ వ్యవస్థాపకుడు నితీశ్ సర్ధా తెలిపారు. ప్రస్తుతం దేశ వ్యాప్తంగా 10 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో కార్యాలయ స్థలం ఉందని వచ్చే మూడేళ్లలో దీన్ని 50 లక్షల చదరపు అడుగులకు పెంచాలని లక్ష్యంగా పెట్టుకున్నామని చెప్పారు. హైదరాబాద్‌లో ప్రారంభించిన కేంద్రంలో 70 శాతం స్థలాన్ని 8 కంపెనీలు ఇప్పటికే బుక్ చేసుకున్నాయన్నారు.

Copyright of the article is with the publication